1. సమాన తత్వము – సహోదరత్వము = సమంజసము గాను – మాకు దెలుప నీ ॥సమాను॥
2. పరార్థమై భవ – శరీర మొసగిన = పరోపకారా – నరావ తారా॥సమాను॥
3. దయా హృదయ యీ – దురాత్ము లెల్లరిన్ = నయాన భయాన – దయాన బ్రోవ నీ ॥సమాను॥
4. ఓ పావనాత్ముడ – ఓ పుణ్య శీలుడ = పాపాత్ములను బ్రోవ – పరమాత్మ సుతనీ ॥సమాను॥

– చెట్టి భానుమూర్తి

## 95 క్రీస్తు దైవత్వము

రా – శంకరాభరణము (చాయ: దేవుడిచ్చిన దివ్య వాక్యము) తా – అట

యేసు క్రీస్తుఁడు నిత్య దేవుఁడు – ఎఱిఁగి నమ్ముఁడి మనుజులారా = మోస మొందక మోక్షపతికిఁక – దాసులై – బ్రతుకండి రండి ॥యేసు॥

1. ఆరు దినములలోపలనే – యాకసము భూలోకములను = ప్రాకటముగఁ జేసి నాఁడు – ప్రకాశుఁడాయన ప్రజ్ఞవంతుఁడు ॥యేసు॥
2. ఆది పురుషుని యాదిస్త్రీనిఁక – హస్తములతో నంటి చేసెను = మేదినిన్ ఫలవనములో న – సాధులై నివసింప నిచ్చెను ॥యేసు॥
3. వార లిద్దఫు దేవునాజ్ఞను – కోరికలతో మీరినప్పుడు= గారడీ పిశాచ తంత్రము – వారి పరమై పాపులైరి ॥యేసు॥
4. వీరలందఱు వారి సంతతి – వేరెలేరీ ధరణిలో దు = ష్కార్యులై దేవుని యాజ్ఞలు – మీరి రందఱు నరక పాత్రులు ॥యేసు॥
5. ఇంత పాపభరితులై కా – సంతసత్యము లేని నరుల = నెంతగాఁ బ్రేమించెనో తన – సొంత ప్రాణముఁ బలిగఁబెట్టెను ॥యేసు॥
6. పాపమించుకలేని కరుణా – పావనుడు నరుఁడాయెను = శాపగ్రస్తులమైన మన – శాపములు తాఁజేతఁ బూనెను ॥యేసు॥
7. ఎన్నరాని బాధలొందుచు – పుణ్యరక్తము జిందెనిలను = ఎన్నఁడు నీలాటి ప్రేమ – వన్నెలేదో యన్నలారా ॥యేసు॥



8. మనలఁ బాపమునుండి బాపను – మనుజుఁడై మరణంబునొంది = మన ప్రభువె మూఁడవ దినంబున – మహినిలేచి పరము వెళ్లెను ॥యేసు॥

– గొల్లపల్లి నతానియేలు

## 96 యేసుక్రీస్తు దేవుడు

1. దేవుని నీతి ప్రతాపం
భువి యేసుని సిల్వ ప్రభావం
దేవుల దేవుని అపురూపం
భువి యేసుని నామ స్వరూపం
దేవ యెహోవ సువాక్యం
–సౌభాగ్యం
దైవ జనుల హృదయానందం.
॥యేసుక్రీస్తు దైవ సుతుండు
యేసుక్రీస్తు మనుజసుతుండు
యేసుక్రీస్తు దేవుండు
యేసే ప్రభువు
– స్తుతిపాత్రుడు॥

2. ఆద్యంత రహిత కీర్తి
అవతార శ్రమార్జన మూర్తి
ఆకస రాసుల ఆదిపతి
అవనీ సృజనాత్మ ప్రతీతి
అఖిల ప్రపంచ ప్రదాత – అధినేత
అనుదిన కృపాలిడు సుఖదాత.

3. పాపము భయపడు నామం
పాపాత్ముడు కృపగను హోమం
పతితుల వెదకిన ప్రేమస్వరం
పరలోక సుఖాల విహారం
పాప క్షమాపణ గానం – బహు
అనవరతము నిజబలిదానం. [మానం

4. జనముల జీవాధిపతి
జగమంతటి నేలెడిజ్యోతి
జీవుల అంతిమ న్యాయపతి
జీవాత్ములు క్రోలెడి నీతి
జనన మరణ జయశీల – నరపాల
జగతిని మార్చెడి శుభజ్వాల.

– ఏ.బి. మాసిలామణి

## 97 *All hail the power of Jesus Name*

1. శ్రీ రక్షకుని నామము
కీర్తించి కొల్వుఁడీ
కిరీట ముంచి చాటుఁడి
– శ్రీ రాజా, రాజా, రాజా,
రాజాధిరాజా!

2. పరేశుహత సైన్యమా
మీ రాజు ఈయనే
కిరీట ముంచి చాటుఁడి
– శ్రీ రాజా, రాజా, రాజా,
రాజాధిరాజా!